విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

నేటి నుంచి భవానీ దీక్షల విరమణ

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై భవానీదీక్ష విరమణ కోసం భక్తులు తరలివస్తున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహణ కోసం దుర్గమల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంద్రకీలాద్రిపై విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేశారు. తలనీలాల కోసం సీతమ్మవారి పాదల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శాస్త్రోక్తంగా హోమగుండాల్లో అగ్ని ప్రతిష్ఠాపన అనంతరం దర్శనానికి భవానీలను అనుమతిస్తారు. ఈనెల 15వతేదీ నుండి 19వతేదీ వరకు భవానీదీక్షల విరమణలు జరుగుతాయి. ప్రతి రోజు తెల్లవారు జాము మూడు గంటల నుండి రాత్రి 11గంటల వరకు అమ్మవారి దర్శనం చేసుకునే అవకాశం కల్పించారు. పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, ఏర్పాటు చేశారు. క్యూలైన్‌లో ఎక్కువ సేపు వేచిఉండకుండా భక్తులు శీఘ్రంగా దర్శనం చేసుకునేలా చర్యలు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

భవానీ దీక్షలకు పటిష్ట బందోబస్తు:

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భారీసంఖ్యలో తరలివచ్చే భవానీల దీక్షల విరమణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా అన్నారు. బుధవారం కంట్రోల్ రూమ్‌లో రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి భక్తుడ్ని ఆప్యాయంగా పలకరించి మర్యాదగా వ్యవహరించాలన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు
గుడివాడ డిపోకు త్వరలోనే 15 కొత్త బస్సులు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ డిపోకు నూతనంగా 15 బస్సులను ఏర్పాటు రంగం సిద్దమైనట్లు ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్-2 అధికారి గిడుగు వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక అర్‌టిసి డిపోను అయన జిల్లా టాన్స్‌పోర్టు అధికారి జి.నాగేశ్వరరావుతో కలసి తనిఖీలు నిర్వహించారు. గుడివాడ డిపోలో నూతనంగా నిర్మిస్తున్న గ్యారేజీ పనులు, దూరప్రాంతాలకు వెళ్లే బస్సును పరిశీలించారు. అనతరం అయనను విలేకర్లు గుడివాడ డిపోలో పబ్లిక్ ఎక్వరీ పనిచేయడం లేదని, టాయిలెట్లులకు ప్రయాణికుల వద్ద నుండి ఎక్కువగా డబ్బులు వస్తులు చేస్తున్నట్లు అయన దృష్టికి తీసుకు వెళ్ళేరు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఎక్వరీ ఎందుకు పనిచేయడంలోదు అరా తీసి వెంటనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరుగు దొడ్ల విషయంలో కాంట్రాక్టురును పిలిచి తగు చర్యలు తీసుకోవలని అధికారులకు అదేశాలు జారిచేశారు. ఆర్‌టిసిని అదరిస్తున్న ప్రయాణికులకు ఎంటువంటి అసౌర్యం కల్గకుండ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 31డిపోలలో ప్రతేకంగా సరుకులు రవాణకు ప్రతేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గుడివాడలో నూతనంగా నిర్మిస్తున్న గ్యారేజీ పనులు 85శాతం పూర్తి అయినట్లు, మార్చి నేలలో ప్రారభిస్తామన్నారు. యుటిఎస్ మిషన్ ద్వార ప్రయాణికులకు టిక్కెట్లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. నూతంగా గుడివాడలో ఆర్‌టిసి బస్సుస్టాండు నిర్మిణం పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజేష్, యూనియన్ నాయకుడు దారం ఏడుకొండలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

- సమస్యలను పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం
- ఐక్యపోరాటం ద్వారానే ఉద్యోగుల సమస్యల పరిష్కారం
- ఉద్యోగుల ప్రయోజనాలే ఎన్‌జివో సంఘ లక్ష్యం
- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్, ఇక్బాల్

విశాలాంధ్ర-విజయవాడ : ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధంగా ఉంటామని ఉద్యోగ ప్రయోజనాలే ఏపీ ఎన్‌జీవో లక్ష్యమని ఐక్యపోరాటంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఏపీఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా సంఘానికి నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ అన్నారు. ఏపీ ఎన్‌జీవో జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ ఎన్‌జీవో హోమ్ నందు నిర్వహించారు. జిల్లా కార్యవర్గానికి అధ్యక్షులు ఏ విద్యాసాగర్, కార్యదర్శిగా యం. ఇక్బాల్ వారి ప్యానల్ అభ్యర్థులు ఏలూరు రోడ్డు పాత బస్టాండ్ నుంచి ర్యాలీగా బయలు దేరి ఎన్‌జీవో హోమ్‌కు చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కార్యవర్గంలోని ఒక్కొక్క పదవికి ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు గెలిపొందిన్నట్లు ఎన్నికల అధికారి బి.జానకి ప్రకటించారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారి ప్రమాణస్వీకారం నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఐక్య పోరాటాల ద్వారానే ఉద్యోగుల సమస్యల పరిష్కారమవుతాయన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలే ప్రధాన అజెండాగా ఏపీ ఎన్‌జీవో నాయకత్వం పనిచేస్తుందన్నారు. ఉద్యోగులకు సంబంధించి డిఏ బకాయి పీఆర్సీ బకాయి చెల్లింపు జీపీఎఫ్ ఇన్సూరెన్స్ సరెండర్ లీవ్ వంటి బిల్లుల చెల్లింపు పై ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. సీపీఎస్ రద్దుతో పాటు అనేకమైన డిమాండ్‌లు సంవత్సరాలు తరబడి అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారంపై ఉద్యోగుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్ప వాటిని పరిష్కారించేందుకు అడుగులు ముందుకు వేయడం లేదన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న విధానం పట్ల ఉద్యోగుల తీవ్ర నిరాశకు గురి అవుతున్నారన్నారు. మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తుందనే ఆశతో ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించడం లేదన్నారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు తగదని ఇప్పిటికైన ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అందోళన బాట పట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఏ.విద్యాసాగర్, యండి ఇక్బాల్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా (పశ్చిమ కృష్ణా) శాఖకు కార్యవర్గం ఏకగ్రీవం

ఏపీఎన్‌జీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా (పశ్చిమ కృష్ణా) శాఖకు అధ్యక్షులుగా ఏ.విద్యాసాగర్ (ఎస్‌సీపీ) కార్యదర్శిగా యండి ఇక్బాల్ (వ్యవసాయ), సహాధ్యక్షులుగా పి. రమేష్ (జలవనరులు), కార్యనిర్వహక కార్యదర్శిగా బివి రమణ (మెడికల్), కోశాధికారిగా బి. సతీష్‌కుమార్ (ఆర్‌అండ్‌బి), ఉపాధ్యక్షులుగా యం.రాజు బాబు (రవాణా), జి. రామకృష్ణ (పశుసంవర్ధక), ఆర్ శ్రీనివాస్‌రావు (రెవెన్యూ), యం గోపాలకృష్ణ (మెడికల్), సిహెచ్‌వి ఎస్ఎస్ఎన్ కృష్ణమోహన్ (మెడికల్), సంయుక్త కార్యదర్శులుగా సిహెచ్ దిలీప్ (వాణిజ్య పనుల), బివివిఆర్ నాగేంద్రరావు (ట్రెజరీ), డి. విశ్వనాథ్ (రిజిస్ట్రేషన్), వై. రవి (రెవెన్యూ), మహిళా సంయుక్త కార్యదర్శిగా కె. శివలీల (వైద్య ఆరోగ్య)లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని నూతన కార్యవర్గం పదవీకాలం మూడు సంవత్సరాల కొనసాగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవరాగ్గనికి ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర సంఘ నాయకులు బండి శ్రీనివాసరావు, కె. శివరెడ్డి, రాష్ట్ర సంఘ కార్యవర్గ సభ్యులు ఏపిఎన్‌జి వో అసోసియేషన్ మాజీ నేతలు జి. నారయణరావు, రాజారావు, టి.సత్యనారాయణ, కోనేరు రవి, డి సత్యనారాయణ రెడ్డి, బి ఆనంద్, వి సూరిబాబు, వివిధ శాఖల ఉద్యోగ సంఘ నాయకులు, జిల్లాలోని వివిధ తాలుకా యూనిట్ల కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనీయమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అవనిగడ్డ -2 సచివాలయ పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి ప్రతి షాప్ కి తిరిగి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శ నీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివరామకృష్ణ, ఎంపీపీ తుంగల సుమతి,జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వర రావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు,టౌన్ కన్వీనర్ అన్నపరెడ్డి రామదాసు,కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్, ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్స్, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి

పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సింహాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని,దానికి పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సమిష్టి బాధ్యతతో తోడ్పడాలని తెలిపారు. వేరువేరు పార్టీల్లో ఉన్నప్పటికీ ప్రజలు గుర్తుంచుకునేలా గ్రామాభివృద్ధి చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి,జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ,వైస్ ఎంపీపీ దిడ్ల వెంకటేశ్వరరావు, మండలంలోని పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- గూడూరు: 3డి ప్రింటర్ సహాయంతో కీచైన్లు తయారు చేస్తున్న గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పోపూరి ప్రసాద్ పర్యవేక్షణలో మల్లికార్జున కన్వీనర్‌గా టెక్ టీం సొల్యూషన్స్ ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు రోబోటిక్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్టిలో మాణిక్యాలుగా నిలిచిన గ్రామీణ విద్యార్థులు వివిధ అంశాల్లో 8 రోబోట్లను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సైన్సు ఇంచార్జ్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం విద్యార్థులకు తగిన సూచనలు అందజేశారు. హెచ్ఎం డి. పుష్పలత విద్యార్థులను అభినందించారు.

జాతీయస్థాయి శాస్త్రీయ, జానపద నృత్య పోటీల్లో

విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల శ్రీశైలంలో జరిగిన సనాతన నృత్య కళా విభాగ్ అధ్వర్యలో నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ జానపద నృత్య పోటీలలో విశ్వభారతి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు వై.వర్షిణి, జి.దామిని జానపద నృత్యంలో రజక పతకాన్ని శాస్త్రీయ బృంద నృత్యంలో ప్రధమ బహుమతిని సాధించినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. బుధవారం స్థానిక విశ్వభారతి పాఠశాలలో విద్యర్థులను అభినందించే కార్యక్రమాని నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యర్థులు చదువుతో పాటు జానపద, శాస్త్రీయ నృత్యంలో ప్రతిభను చాటుతునరన్నారు.

నవరత్నాలు కాదు-నవమోసాలు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు నవరత్నాలు కాదని పేదలను మోసం చేస్తున్న నవ మోసాలని పెడన టిడిపి ఇన్‌చార్జీ కాగిత కృష్ణప్రసాదు ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా సాగిస్తున్న ఇదేంఖర్మ కార్యక్రమాన్ని మండలంలోని చినపాండ్రాక గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాగిత పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం పేద ప్రజలను ఏలా మోసం చేస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తలసీరావు, కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, నెక్కంటి విజయభాస్కరరావు, సర్పంచ్ బస్వాని బంగార్రాజు, దాసరి ఆదినారాయణ, నాగిడి చెన్నకేశవరావు తదితరులు ఆపల్గొన్నారు.

రైతు కన్నీటిలో ప్రభుత్వం కొట్టుకుపోతుంది: వర్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో మాండోస్ తుఫాన్ కారణంగా భారీగా వర్షాలు పడిన సందర్భంగా ఎలమర్రు గ్రామంలోని వరి పంట పనులను తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం వరి పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా కుమార్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు ఎక్కడ కనబడటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు అరికట్టంలో ప్రభుత్వం విఫలం : కోసరాజు సాయి

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్ర తెదేపా ఆదేశానుసారం డ్రగ్స్,గంజాయి అరికట్టడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ తీరుని ఖండిస్తూ బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద ప్లే కార్డులతో నిరసన తెలిపి అనంతరం ఇటువంటి వాటిని అరికట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ఇతర సహచరులతో కలసి గన్నవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెలుగుయువతఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి కొసరాజు సాయి,కృష్ణ జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు మండవ అన్వేష్,కార్యదర్శి పోక కిరణ్,నాయకులు రఘు, నాని, గణేష్ గన్నవరం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జాస్తి వెంకటేశ్వరరావు. బోడపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

జగన్ అన్న కాలనీలపై సమీక్ష

విశాలాంధ్ర-గన్నవరం : ఉంగుటూరు మండలంలో తేలప్రోలు, అత్కూరు, పెద అవుటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణం పురోగతిపై మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ జీవీ శేషగిరిరావు బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మండల స్థాయిలో అందరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ -1, వారితో సమీక్షా సమావేశంలో లే అవుట్స్ స్థలాలు పొంది ఇంకను ఇల్లు కట్టుకోవడం స్టార్ట్ చేయని లబ్దిదారులను అందరికి మోటి వేట్ చెయ్యడం మరియు వారందరికి కూడా ఉన్న సమస్యలు తెలుసుకొని ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమములో ఫణి ధూర్జటి, మండల ప్రత్యేక అధికారి, ఎం.పి.డి.ఓ జి.ఎస్. వి శేషగిరిరావు, విస్తరణాధికారి ఎం.అమీర్ బాష, ఎ.ఈ హౌసింగ్ ఎం.సురేష్ , ఎ.ఈ పి.ఆర్ డి.బాబురావు, ఎ.పి.ఎం ఎం.సాంబశివ రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం వాయిదా

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం నగరపాలక సంస్థలో 22 అంశాలు అజెండాలతో మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ ఏర్పాటు చేసిన సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

పదివేల టన్నుల ధాన్యం కొనుగోలే లక్ష్యం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతాంగం వద్ద సార్వవరి ధాన్యాన్ని కొనుగోలు చేయు ప్రక్రియ కొనసాగుతుందని వ్యవసాయ శాఖ అధికారి లోయ సునీల్ బుధవారం చెప్పారు. ఈ ఏడాది రైతు భరోసా కేంద్రాల ద్వారా పదివేల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. మండలంలో ఇప్పటి వరకూ 3,500 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేయుట జరిగిందని మరో 5000 వేలకు పైగా మెట్రిక్ టన్నుల దాన్యం రావచ్చునని ఆశిస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ప్రస్తుతం 17 తేమశాతం దాన్యాన్ని సేకరిస్తున్నామనీ, స్థానిక వ్యవసాయ మార్కెట్ యాడ్‌లో గోనెసంచులు ఉన్నాయని తెలిపారు.

అంగన్‌వాడీలలో మెరుగైన పోషకాహారం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వివిధ గ్రామాలలో గల అంగన్‌వాడీ కేంద్రాలలో చేరిన చిన్నారులకు మెరుగైన పోషకాహారాన్ని అందిస్తున్నామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐ.సి.డి.ఎస్) సూపర్‌వైజర్. ఈపూరి వాణి బుధవారం చెప్పారు. గుడ్లవల్లేరు మండలంలో 52 అంగన్‌వాడి కేంద్రాలలోనూ అంగన్‌వాడి కార్యకర్తల తో పాటు ఆయాలు కూడా పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇతర మౌళిక సదుపాయాల విషయంలో కూడా తగు చర్యలు తీసుకుంటున్నామని ఈపూరి చెప్పారు. ప్రతి అంగన్‌వాడి కేంద్రాన్నీ తాము తరచూ పర్యవేక్షిస్తున్నామని ఆమె వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చేరు చిన్నారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వాణి వివరించారు.

కోలాహలంగా పైడమ్మ జాతర

విశాలాంధ్ర-పెడన : పెడన పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు కోలాహలంగా బుధవారం 8వ రోజుకి చేరుకున్నాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పూర్వం ఉపవాస దీక్షలో ఉన్న మనిషిని శిడి బండికి కట్టి ఊరేగించేవారు . సంబరాలను తిలకించడానికి వచ్చిన అప్పటి బ్రిటిష్ కలక్టర్ శిడి బండికి మనిషిని కట్టి ఊరేగించడం నచ్చలేదు. మనిషికి బదులు బొమ్మల కట్టి ఊరేగించాలని ఆయన ఆదేశించారు. అప్పటినుండి శిడి బండ్లకు బొమ్మలను కట్టి ఊరేగించి మొక్కుబడులు తీర్చుకోవడం పరిపాటిగా మారింది. ఈనెల 16న పైడమ్మ చెరువులో తెప్పోత్సవ నిర్వహిస్తామని ఆలయ ఈవో టీ. వి. వి. మోహనరావు తెలిపారు. ఈనెల 25వ తేదీన దేవస్థానం ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహిస్తామని అన్నారు.

ప్ర క ట న

నా క్లయింటు కృష్ణాజిల్లా,గుడివాడ, డోర్ నెం.10/181 వాస్తవ్యులు సిద్దుల నరసింహారావు గారి కుమారుడైన సిద్దుల నాగేశ్వరరావు గారి నంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ది.21-10-2022 వ తేదీన కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణము డోర్ నెం.16/230-డి-5, వాస్తవ్యులు గోరివర్తి కోటేశ్వరరావు గారి కుమారుడైన గోరివర్తి గోపాల్‌గారు, గోపాల్‌గారి తల్లిగారైన రంగమ్మ గారు మరియు వారి సోదరులైన గోరివర్తి శ్రీను గారు మరియు వారి సోదరి అయిన కొలుసు సునీత గార్ల ద్వారా షెడ్యూల్ దాఖలాస్తిని దాఖలు పొంది కృష్ణాజిల్లా, గుడివాడ సబ్‌రిజిష్ట్రారు గారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.11729/2022గా రిజిస్టర్ కాబడిన సిరాస్తి విక్రయ దస్తావేజు ద్వారా సర్వసంపూర్ణ హక్కులతో స్వాధీనం కాబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు విక్రయం ఖరారు అగ్రిమెంటు చేసుకొనియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఐప్పులు, ఇంజక్షన్లు, తనఖాలు, దీర్ఘకాలిక లీజులు, కోర్టు బాకీలు, మనోవర్తి, బాగాలబ్ధి తగాయిదాలు ఏవిధమైన చెల్లదగు క్లయిములు యున్న యెడల ఈ ప్రకటన తేదీ లగాయితు 10 రోజులలోపు ఈ దిగువ చిరునామాకు లిఖితపూర్వకముగా రిజిస్టర్ పోస్టు ద్వారా తెలియజేయవలెను. లేనియెడల ఈ దిగువ దాఖలా ఆస్తిని నిష్పూచి ఆస్తిగా పరిగణించి నా క్లయింటు సక్రమమైన క్రయ దస్తావేజు పొందగలరు. గడువు తర్వాత వచ్చిన ఎట్టి ఆక్షేపణలు నాక్లయింటును గానీ, షెడ్యూలు ఆస్తిని గానీ, బైండు చేయజాలవని తెలియజేయడమైనది. షెడ్యూలు: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్‌రిజిష్ట్రారు వారి ఇలాకా, గుడివాడ మున్సిపల్ వార్డు నెం.16, గ్రామ ఆర్.ఎస్.నెం.196/2, డోరు నెం.16/230-డి2 దాఖలా చ॥గ॥ 84.5లు నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు: తూపాటి రామాదేవి గారి ఆస్తి. దక్షిణం: తూపాటి రామాదేవి గారి ఆస్తి. పడమర: మున్సిపల్ రోడ్డు. ఉత్తరం: మనిముక్కు ఈశ్వరరావు గారి ఆస్తి.

ఆక్షేపణలు పంపవలసిన చిరునామా:
పి.వి.దుర్గాప్రసాద్, అడ్వకేట్, 32-42/1-31ఎ,
కొత్త-కోల గోపాలవీధి, మారుతీనగర్, విజయవాడ-520004.

ఇంధన సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఇంధన సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ తెలిపారు. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం డివిజనల్ కార్యాలయం వద్ద అధికారులు,సిబ్బందితో ఇంధన సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలు ఈనెల 14 నుండి 21వ వరకు ఇంధన పరిరక్షణ వారాన్ని పాటిస్తాయి అన్నారు.శక్తి యొక్క సమర్థవంతమైన వినియోగాన్ని,పునరుద్ధరణ శక్తిని గరిష్ట స్థాయిలో స్వీకరించడాన్ని ప్రోత్సహించడానికి డివిజన్ వ్యాప్తంగా అవగాహన డ్రైవ్‌లు-ప్రచారాలను చేపడుతున్నామన్నారు. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన ఉత్పత్తి, వనరుల సంరక్షణ రంగంలో భారతదేశం సాధించిన విజయాలను ప్రదర్శించడం వేడుక యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం ఎమ్.శ్రీకాంత్(ఆపరేషన్స్), సీనియర్ డిసీఎం వి.రాంబాబు, సీనియర్ డిఎస్‌టిఈ ఆర్.విశ్వనాథ్ రెడ్డి, డిపిఒ ఎస్.కె.షాహబాజ్ హనూర్,డిపిఒ బి సాయిలా సుధాకర్, ఎపిఒ పి.మాణిక్యాల రావు, కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల హ్యాండ్‌బాల్ పోటీల్లో వికాస్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌ను ఆతిధ్య వికాస్ బిపిఇడి కాలేజీ కైవసం చేసుకుంది. నాకౌట్ కమ్ లీగ్ విధానంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో విజయవాడకు చెందిన ఎస్ ఆర్ ఆర్ అండ్ సివి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నూజివీడుకు చెందిన డిఎ ఆర్ కాలేజీలు రెండు మూడు స్థానాలలో నిలిచాయి. లీగ్‌కు నాలుగు జట్లు చేరగా, అందులో వికాస్ బిపిఇడి కాలేజీ మూడు లీగ్ మ్యాచ్‌లలోనూ గెలుపొంది విజేతగా నిలిచింది. ఈ జట్టు ఎస్ ఆర్ ఆర్, డి ఎఆర్, కెబి ఎస్ కాలేజీలపై విజయాలను నమోదు చేసుకుంది. ఎస్ఆర్ఆర్ కాలేజీ జట్టు డి ఎ ఆర్, కె బి ఎస్‌లపై గెలుపొందగా, వికాస్ చేతిలో ఓటమిపాలై రెండోస్థానంలో నిలవగా, డి ఎ ఆర్ జట్టు ఒక్క కె బిఎస్‌పైనే గెలుపొందటంతో మూడోస్థానంలో ఉంది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో వికాస్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ బిపిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజు, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జి రఘురామ్, వ్యాయామ అధ్యాపకులు డి రత్నబాబు, నాగరాజు, బాలాజీ, కృష్ణా యూనివర్సిటీ సెలెక్షన్ కమిటీ సభ్యులు రఘురామ్, హేమచంద్ర, ఎస్ ఆర్ ఆర్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ పాల్గొన్నారు. కృష్ణా యూనివర్సిటీ జట్టు వచ్చే నెలలో సేలంలోని పెరియార్ యూనివర్సిటీలో జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయాల పురుషుల హ్యాండ్‌బాల్ టోర్నీలో పాల్గొననున్నట్లు పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి రఘురామ్ తెలిపారు.

కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశంలో జనాభా ప్రాతిపదికన కులగణన చేసే విధంగా ఆ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి అమోదించాలని అప్పుడే బీసీలకు తగు న్యాయం జరుగుతుందని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్,జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం విజయవాడ ధర్నాచౌక్ వద్ద జాతీయ బిసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు కె.లక్ష్మణరావు అధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76సం,,రాలు నుండి బీసీల స్థితిగతులు మారలేదన్నారు.56 శాతం వుంటే బీసీలకి కనీసం 50శాతం రిజ్వేషన్లను కల్పించాలన్నారు.సుప్రీం కోర్టు, హై కోర్టుల న్యాయమూర్తుల నియమాకాల్లో రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు. జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రంగాలలో వున్న మిగతా బీసీ వర్గాలతో కలసి పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. అన్ని పార్టీలు బీసీల జపం చేస్తున్నాయి కానీ ఓట్లు కోసం ఉపయోగిస్తున్నారు. బీసీలకి ఏలాంటి న్యాయం జరగటం లేదన్నారు.బీసీలు కచ్చితంగా ఈ ప్రభుత్వాలను పడగొడతాము. బీసీ కార్పొరేషన్‌లకు కూడా నిధులు విడుదల చెయ్యటం లేదు. రాష్ట్ర పర్యటన చేసి అన్ని జిల్లాలో బీసీల హక్కుల సాధనకు పోరాటం చేస్తాము అన్నారు.మహిళా అధ్యక్షురాలు వై.సుకానమ్మ మాట్లాడుతూ విదేశీ విద్య బీసీ విద్యార్థులకు అమలుకావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు,వి.లీలావతి,బీసీ నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు తరలింపు
సీపీఐ పోరాట ఫలితమే

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న సింగ్‌నగర్ చెత్త డంపింగ్ యార్డు ఇక్కడ నుంచి తరలించాలని సీపీఐ చేసిన పోరాటాల ఫలితంగానే డంపింగ్ యార్డు క్లియరెన్సు జరిగిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ అన్నారు. సీపీఐ బృందం బుధవారం డంపింగ్‌ను పరిశీలించింది. ఈ సందర్భంగా

- సీపీఐ ఉద్యమాలకు సహకరించిన ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు
- అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- సీపీఐ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

దోనేపూడి శంకర్ మీడియాతో మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్త తరలింపు సీపీఐ పోరాట విజయంగా సగర్వంగా భావిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని పాకాడటం కోసం, పర్యావరణాన్ని రక్షించటం కోసం తాము చేపట్టిన ఉద్యమాలకు నైతికంగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇచ్చిన ప్రజలకు, రాజకీయ వివిధ రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. సింగ్‌నగర్‌లో చెత్త డంపింగ్ యార్డును తరలించాలని రెండు దశాబ్దాలుగా పోరాటాలు చేయటం జరిగిందన్నారు. అందులో భాగంగా 16రోజుల పాటు నిరాహార దీక్షలు చేయటం జరిగిందన్నారు. సీపీఐ తలపెట్టిన పోరాటాలకు సంబంధించి అక్రమంగా కేసులు పెట్టారని, గృహనిర్బాంధం చేశారని, సింగ్‌నగర్ బంద్‌కు పిలుపినిస్తే బంద్‌ను విచ్ఛిన్నం చేయటానికి ముందస్తు అరెస్టులు చేశారని గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్యం కాపాడటం, మౌలిక సదుపాయలు కల్పించటం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. ఆ బాధ్యత నుంచి ఎమ్మెల్యేలు, కార్పోరేటర్లు ప్రక్కకు తొలిగారని ఆరోపించారు. దాంతో ప్రజల పక్షాన సీపీఐ పోరుబాట పట్టిందన్నారు. ఈ పోరుబాటలో ప్రజలందరూ సహకరించారని తెలిపారు. సింగ్‌నగర్ బంద్‌ను విచ్ఛిన్నం చేయటానికి అధికార పార్టీ అండదండలతో పోలీసులు ఎంతో ప్రయత్నించినా బంద్‌ను విజయవంతం చేయటం జరిగిందన్నారు. ఉద్యమాన్ని అనేక రూపాల్లో చేశామని, ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడికి యత్నించామని చెప్పారు. ఈ పోరాటలన్నింటి పోరాటాల కారణంగా ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. డంపింగ్ యార్డులో స్థలంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం కూడా సీపీఐ ఘనతే అన్నారు. ఇక్కడ వేస్ట్ మెటీరియల్‌ను పండిచేసే యంత్రాలను తీసుకువచ్చారని తెలిపారు. భవిష్యత్తులో 20 ఎకరాల స్థలంలో ఎక్కడా చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇక్కడకు వచ్చే చెత్తని గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేసిన జిందాల్ కంపెనీకి తరలిస్తున్నారని వివరించారు. చెత్త తరలింపు ఉద్యమాల్లో సీపీఐ నాయకులుపై పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర ఎంతో కీలకం అన్నారు. నగరంలో ప్రతిపక్షంగా సీపీఐ ప్రజల పక్షాన నిలబడి అనేక సార్లు ఉద్యమాలు చేసిన ఫలితంగానే పాలక పక్షం, అధికార యంత్రాగం స్పందించి చెత్త డంపింగ్‌ను నివారించటం జరుగుతుందన్నారు. చెత్త డంపింగ్ జరగకుండా ప్రభుత్వ చేపట్టిన తక్షణ చర్యలు ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. అక్రమ కేసులు పెట్టినా, నిర్బంధించినా పాలక పక్షం సానుకూలంగా స్పందించటాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. అదే క్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు చేసే సూచనలు, సలహాలు, విమర్శలు స్వాగతిస్తే పాలక పక్షం సానుకూలంగా స్పందిస్తే మంచి ఫలితం వస్తుందన్నారు. చెట్లకు ఎరువుగా తయారు చేసే చర్యని అభినందించారు. భవిష్యత్‌లో 20 ఎకరాల ఈ సువిశాల స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కే.వీ.భాస్కరరావు, బుట్టి రాయప్ప, కార్యవర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, ఎల్.శివకుమార్, మహిళా నాయకులు ఓర్సు భారతి, తమ్మిన దుర్గ, దుగ్గిరాల సీతారావమ్మ, గూడెల జనార్ధన్, ఎస్‌కె.సుభాని, కె.రామరాజు, కంది ఆదినారాయణ, ఎన్.లక్ష్మీనారాయణ, ఎం.గురున్నాథం, సీ.హెచ్.గురవయ్య, ఎస్.కె. బాష, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

'ఓటి' చెల్లించకపోతే ఓవర్ టైమ్ డ్యూటీలు నిలిపివేయాల : ఆర్టీసీ ఈయూ నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ : ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగులకు ఈఏడాది అక్టోబర్ 1వ తేదీ నుండి ప్రభుత్వ పీఆర్సీని అమలు చేసినప్పటి నుండి ఓవర్ టైమ్ (ఓటీ) డ్యూటీలకు పంపిస్తున్న కండక్టర్లు/డ్రైవర్లకు ఓటి మూడు నెలలుగా చెల్లించనందున ఆర్టీసి ఉద్యోగులంతా తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ఎన్టీఆర్ జిల్లా ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు యన్.చక్రవర్తి,వై.శ్రీనివాసరావు తెలిపారు. అయినప్పటికీ మేనేజ్‌మెంటు ఓటీలు చెల్లింపుల విషయంలో ప్రత్యేకమైశ్రద్ధ చూపకపోవడం ఈ నెల ఓటీలు చెల్లింపులు జరగపోతే ఉద్యోగులు స్వచ్ఛందంగా ఆ ఓటీ డ్యూటీలకు వెళ్లకుండా బహిష్కరించేందుకు సిద్ధపడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్టీసీ ప్రజారవాణాధికారి బాధ్యతలు తీసుకొని చెల్లింపులు చేయాలని లేదంటే మేనేజ్‌మెంటే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఆర్టీసీ ప్రజారవాణా అధికారికి బుధవారం విజ్ఞాపన పత్రాన్ని అందించారు. అలాగే జిల్లాలో ఓవర్ టైం అలవెన్సులే కాకుండా నైట్ హాల్టు /డే ఔట్ అలవెన్సులు ట్రాఫిక్ అండ్ గ్యారేజ్ సిబ్బందికి చెల్లింపులు చేయడంలేదన్నారు. అలాగే అనారోగ్యంతో ఏ ఉద్యోగి అయినా సరే సిక్ చేస్తే జీతం కోతవిధిస్తున్నారని ఇదీ ఏమాత్రం సమర్ధనీయం కాదన్నారు. వీటివలన ఆర్టీసీ ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నందున వెంటనే వీటిని చెల్లించాలని డిమాండ్ చేశారు.

కల్లాల్లో వడ్ల పరిశీలన

విశాలాంధ్ర-గంపలగూడెం : అమ్మిరెడ్డిగూడెంలో సీపీఐ, టీడీపీల నేతలు బుధవారం రాశిపోసిన వడ్ల కల్లాలను పరిశీలించారు. తిరువూరు నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, సీపీఐ మండల కార్యదర్శి యు సాంబశివరావులు మాట్లాడుతూ రైతులు వేలాది రూపాయలు (సుమారు 40 వేలు) ఖర్చుపెట్టి, వరి ధాన్యం పండించి కల్లాల మీద రాశిబోసి ఆరబోస్తే ఇంతవరకు ప్రభుత్వ రైతు భరోసా కేంద్రాలు కొనడం మొదలు పెట్టలేదని, ఒక పక్క వర్షాలు తుఫాను భయంతో రైతులు కలత చెందుతున్నారని, భారీవర్షాలు వస్తే వేలాది రూపాయలు నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కనుక వెంటనే రైతు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సిహెచ్ రాజేశ్వరరావు, వై పుల్లయ్య చౌదరి, డివి కృష్ణారావు, చెంచు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులో నిరసనలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రం మార్పుపై వీరులపాడు గ్రామంలో నిరసనలు మొదలయ్యాయి. ఈ నెల 13న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మండల కేంద్రం వీరులపాడు నుండి జుజ్జూరు గ్రామానికి మార్పు అంశం ఆమోదించడంతో మండల మార్పును నిరసిస్తూ వీరులపాడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పట్టికొండ చంద్రమోహన్ తీవ్రంగా ఖండించిన నేపథ్యంలో బుధవారం వీరులపాడు గ్రామస్తులు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై ఉన్న ఫ్లెక్సీలు చింపి ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. వివిధ పార్టీలకు అతీతంగా గ్రామంలోని యువకులు, పెద్దలు అందరూ గురువారం కూడా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఆహారోత్పత్తుల తయారీ దిశగా మహిళలకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఆహారోత్పత్తుల తయారీ దిశగా మహిళలను ప్రోత్సహించే దిశగా పీఎంఎఫ్ఎంఈ (ప్రధానమంత్రి మైక్రో ఫార్మలైజేషన్ ఎంటర్‌ప్రైజస్) పథకాన్ని అమలు చేయనున్నామని వెలుగు ప్రాజక్టు డైరక్టర్ శ్రీనివాసులు అన్నారు. విస్సన్నపేటలో వివిధ మండలాల వెలుగు అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా బ్యాంకుల నుంచి రూ.10లక్షల వరకు మహిళలకు వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తామన్నారు. ఈ రుణాలపై ప్రభుత్వం రూ.35శాతం రాయితీ కల్పిస్తుందని, రాయితీ ఇస్తున్న మొత్తంలో 60శాతం మొత్తం కేంద్రం, మరో 40శాతం భరిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా, స్త్రీ నిధి ద్వారా కూడా ఇందుకు రుణాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. రైతుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా తమ ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకు అమ్ముకునే విధంగా ప్రతి మండల కేంద్రంలో రైతు ఉత్పత్తి సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం విస్సన్నపేట క్లస్టర్ పరిధిలోని విస్సన్నపేట, తిరువూరు, రెడ్డిగూడెం, గంపలగూడెం మండలాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. విస్సన్నపేట ప్రాంతీయ కోఆర్డినేటర్ యు.రాజశ్రీ, ఆయా మండలాల ఏపీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక కొనసాగించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ ఎస్టీలకు ఆర్థిక న్యాయం కోసం చట్టం కాల పరిమితిని తొలగించి యధావిధిగా కొనసాగించాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ రమణ మూర్తి కోరారు.ఏపీ శాసనసభలో ఉపప్రణాళిక ఆమోదం పొంది 10 సంవత్సరాల పూర్తి అవుతున్న సందర్భంగా బుధవారం గాంధీగర్‌లోని ప్రెస్‌క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ప్రణాళిక ప్రవేశపెట్టిన తరువాత దళిత, గిరిజనలు వారు ఉంటే ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయాన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ ఇంకా అభివృద్ధికి నోచుకోని వ్యక్తులు, కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందే వరకు ఈ చట్టాన్ని కొనసాగించాలన్నారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర మహిళా కో-ఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ సమాజంలో వివక్ష అంటరానితనం మహిళలపై అత్యాచారం పెరుగుతున్నాయని వీటి నివారణ కొరకు ప్రత్యేక కేటాయిం పులు ఉండాలని కోరారు.ఈ సభకు దళిత గిరిజన బడ్జెట్ జిల్లా కో-ఆర్డినేటర్ జామి రమాదేవి అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంకే బేగ్, ఎమ్మార్పీఎస్ నాయకురాలు బుజ్జి, గంగవరపు దేవా, పుష్ప రాజ్, రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు మేకా వెంకటేశ్వరరావు, డిబీఆర్సీ సిటీ కో-ఆర్డినేటర్ వైసీఎస్ మూర్తి, వెంకటేశ్వరమ్మ, శంకర్,నందకుమారి, విజయ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, GUGGILAM LAKSHMAN VENKATA SAI PUSHKAR (Old Name) S/o. GUGGILAM BHANU PRAKASH Resident of 76-6-13A Bhagat singh Road, Bhavanipuram Vijayawada -520012. A.P. India have changed my name from GUGGILAM LAKSHMAN VENKATA SAI PUSHKAR (Old Name) to GUGGILAM LAKSHMAN PUSHKAR (NewName) S/o. GUGGILAM BHANU PRAKASH for all Purposes.

భవానీదీక్షల విరమణకు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): భవానీదీక్షల విరమణకు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా పేర్కొన్నారు. ఈనెల 15వతేదీ నుండి 19వతేదీ వరకు ఇంద్రకీలాద్రిపై భవానీదీక్షల విరమణలకు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునున్నారు. విజయవాడ నుండి హైదరబాద్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులను విజయవాడ బస్టాండ్ నుండి బెంజిసర్కిల్, రాయనపాడు, ఇన్నర్‌రింగ్ రోడ్డు, పైపులరోడ్డు మీదుగా గొల్లపూడి బైపాస్ రోడ్డు మీదుగా హైదరబాద్‌కు చేరుకుంటాయి. అలాగే విజయవాడ నుండి ఇబ్రహీపట్నం వైపు వెళ్లే సీటీ ఆర్టీసీ బస్సులను విజయవాడ బస్టాండ్ నుండి చల్లపల్లి బంగ్లా, ప్రభాస్‌కాలేజీ, ఆంధ్రప్రభకాలనీ వైవిరావు ఎస్టేట్, సీవీఆర్ ఫ్లైవోవర్, విద్యాధరపురం మీదుగా ఇబ్రహీపట్నం చేరుకుంటాయి. తాడేపల్లి నుండి ప్రకాశం బ్యారేజీ మీదుగా ఎటువంటి వాహనాలకు అనుతిలేదు. కుమ్మరిపాలెం సెంటర్ నుండి ఘట్ రోడ్డుకు వాహనాలు అనుతిలేదు. తాడేపల్లి వెళ్లే వాహనాలను వారధి మీదుగా మళ్లించారు.

పార్కింగ్ ప్రదేశాలు: కార్లకు గాంధీజీ మున్సిపల్ స్కూల్, బస్సులకు పున్నమి ఘాట్, సుబ్బారాయుడు చెందిన ఖాళీ స్థలం, పాత సోమ కంపెనీ, బీఆర్‌టీసీ రోడ్డు, వారధి జంక్షన్ వద్ద ఉండా స్థలం, కృష్ణలంక సర్వీస్ రోడ్డు యం.హోటల్ నుండి నల్లగేట్ వరకు పార్కింగ్ కేటాయించారు.

అంకమ్మ వెండి తాపడంకు రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలోని అంకమ్మ అమ్మవారి ఆలయం వెండి తాపడానికి తూర్పు గోదావరి జిల్లా కోలంక గ్రామ వాస్తవ్యులు డీవీ ఎస్ పద్మనాభ రాజు రూ.10 వేలు విరాళంగా బుధవారం ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఉప ప్రధాన అర్చకుడు గోపాలరావులకు అందజేశారు. అనంతరం వారిపేరు పై ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వాదించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

జిల్లాస్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఈనెల 13న విజయవాడ రాజీవ్‌గాంధీ స్టేడియంలో ప్రభుత్వం నిర్వహించిన స్కూల్ గేమ్స్ జిల్లా క్రీడల్లో తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు వివిధ అంశాల్లో ప్రథమ స్థానాలు సాధించి, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని స్థానిక గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి.జాన్సన్ దేవరాజ్ తెలిపారు. తమ బడికి చెందిన డి.మణికంఠస్వామి, డి.పవన్, బి.వంశీనాయక్, బి.గణేష్, బి.మణికంఠ పలు అంశాల్లో ప్రథమస్థానాల్లో నిలిచారన్నారు. వీరంతా ఈనెల 15న ప్రభుత్వం నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడలకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు.

కలగా తాగునీటి ప్రాజక్టు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తెల్లదేవరపల్లి తాగునీటి పైలెట్ ప్రాజక్టు మండల ప్రజలకు కలగా మారిందని సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా కార్యదర్శి డి.హరినాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రూ.22కోట్ల వ్యయంతో గత సీఎం వైఎస్ పథక నిర్మాణానికి ప్రణాళిక రూపొందించగా, నేటి సీఎం వైఎస్ కనీసం కన్నెత్తి చూడకపోవటం దారుణమన్నారు. పథకం కోసం సుమారు 70 ఎకరాలను తక్కువ మొత్తంతో రైతుల నుంచి భూసమీకరణ చేశారని, పని చేయని పథకంతో నిరుపయోగంగా ఉన్న ఈ భూములను తిరిగి రైతులకు ఇచ్చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటన విజయవాడ పోలీస్ కమిషరేట్ పరిధిలో చోటుచేసుకుంది. రాజస్థాన్‌కు చెందిన రామ్(20) సూర్యారావు పేటలోని రామ్‌దేవ్ టీ స్టాల్‌లో పనిచేస్తాడు.తన స్నేహితుడి రూమ్‌కి వెళ్లి వస్తానని చెప్పి రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు సూర్యారావుపేట పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే పాత రాజీవ్‌నగర్‌కు చెందిన గీత(40) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడింది సమాచారం అందుకున్న పాయకాపురం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనెల 16 నుంచి ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డీ మాక్స్ పికప్‌లు, ఎస్యువిల శ్రేణి కోసం దేశవ్యాప్తంగా 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'ను ఇసుజు మోటార్స్ ఇండియా నిర్వహిస్తుంది. ఈ సేవా శిబిరం వినియోగదారులకు ఉత్తేజకరమైన ప్రయోజనాలు, నివారణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈనెల 16 నుండి 31వ తేదీ వరకు కస్టమర్లు ఉచిత 37-పాయింట్ సమగ్ర తనిఖీ, ఉచిత టాప్ వాష్, లేబర్‌పై 10 శాతం తగ్గింపు, విడిభాగాలపై 5 శాతం తగ్గింపు, లూబ్స్‌పై 5 శాతం తగ్గింపు, ఉచిత రిజిస్ట్రేషన్ ఆఫర్లను పొందవచ్చు.

విద్యుత్ వినియోగంపై మార్పుతెద్దాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విద్యుత్‌ను పొదుపు చేయడం ద్వారా వినియోగంపై ప్రజల్లో మార్పు తీసుకువచ్చి ఇంధన పొదుపుతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవంలో భాగంగా రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని బుధవారం కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుని బావితరాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గాలి, నీరు, బొగ్గు వంటి సహజ వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. గ్యాస్, బొగ్గు, క్రూడ్ ఆయిల్ వంటి సహజ వనరులు ఇప్పటికే అంతరించి పోతున్నాయన్నారు. విద్యుత్ విలువపై ప్రజలకు తెలిపి దాన్ని వృధా కాకుండా పొదుపు చేసుకునేలా అవసరాలకు సరిపడమాత్రమే వినియోగించుకోవాలన్నారు. విద్యుత్‌తో పనిచేసే వాటర్ హీటర్లు, గీజర్‌ల బదులుగా సోలార్‌తో పనిచేసే వాటిని వినియోగించాలన్నారు. దైనందిక జీవితంలో ఇంధన సంరక్షణ చిట్కాలను అనుసరించి ఇంధన పరిరక్షణలో సానుకూల దృక్పదం కలిగివుండేలా ప్రజలను చైతన్యపర్చాలన్నారు. పాఠశాల, కళాశాలలో ఇంధన పొదుపుపై ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహిస్తే సానుకూల ఫలితాలు సాధించగలమని, ఇందుకు ఇంధన పరిరక్షణ మిషన్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో జేఎండీ (హెచ్ఆర్) ఐ.పృధ్వీతేజ్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ జేఎండీ మల్లారెడ్డి, ఏపీ ఇఆర్‌సీ ఎడ్వయిజరీ కమిటీ మెంబర్ లక్ష్మీభీమేష్, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఇ శివప్రసాద్‌రెడ్డి, డీఇఇలు సుధాకర్, హనుమంతయ్య, ఏడీఇలు యు.శ్రీనివాస్, టీ.శివరామకుమార్, ఇంధన పరిరక్షణ మిషన్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహనిర్మాణ, నాడు-నేడు పనుల్లో అలసత్వం సహించేదిలేదు

మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్‌డీవో, మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, తహాశీల్దార్లు, పంచాయతీరాజ్. హౌసింగ్ ఇఇలు, డీఇలు, ఏఇలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, నిధులు ఉన్నప్పటికి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించలేకపోవడం విచారకరమన్నారు. రెడ్డిగూడెం మండలంలో పాఠశాలల నాడు-నేడు పనుల్లో అంచనాలు కూడా వేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలోని నాడు-నేడు పనుల్లో మంజూరైన నిధులను ఆయా పనులకు ఖర్చు చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో వచ్చే స్పందన ఫిర్యాదులను అవగాహన చేసుకుని, జిల్లా స్థాయి స్పందనకు పునరావృతం కాకుండా గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని, జూనియర్ కళాశాలలోని పనులకు అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సేవలకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన అధికారులను అభినందిస్తున్నానన్నారు. రెడ్‌క్రాస్ సంస్థలో సభ్యులను చేర్చటంలో మరింత కృషి పెట్టాలని, జిల్లాలో 598 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పెండింగ్ అర్జీలకు గల కారణాల నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, హౌసింగ్ పీడీ శ్రీదేవి, రెవెన్యూ, మున్సిపల్, పంచాయితీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పిడికెడు ఆత్మగౌరవం కోసం పోరాడాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో దళిత బహుజనలు పిడికెడు ఆత్మగౌరవం కోసం పోరాడాలని అందుకు రానున్న ఎన్నికలే అయుధంగా మలుచుకొవాలని అమరావతి బహుజన జెఏసి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పిలుపునిచ్చారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో దళిత బహుజనులతో కలసి పిడికెడు ఆత్మగౌరవం కోసం పేరుతో ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఓట్లతో గెలిచిన జగన్ వారి పైనే దాడులు చేయిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ దమనకాండకు బాధితులుగా మారిన దళితులకు అండగా ఉంటాం అన్నారు.ఎపిలో ఎన్నికల రాజకీయ యుద్ధం ప్రారంభం కాబోతుందన్నారు. దళితుల,మైనారిటీల పేరు చెప్పే జగన్... ఎంతమంది కి న్యాయం చేశారని ప్రశ్నించారు. ఎలూరుకు చెందిన కరీమున్నీసా విషయంలో ఎంత అన్యాయం చేశారో అందరూ చూశారన్నారు. దేవుడు ఉన్నాడని చెప్పుకునే జగన్.. ఆయనొక్కడికే కాదుగా దేవుడు అందరికీ తోడు ఉంటారన్నారు.వైసిపి ప్రభుత్వ అరాచకాలపై మా పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శిరోముండనం బాధితుడు ఇండిగమల్లి వరప్రసాద్, మామిడి సత్యం, సిరంగుల వెంకటరత్నం, కనకం శ్రీనివాసరావు, అంకం సువర్ణ కమల, పాల్గొన్నారు.

పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఎండీగా పాల్ రాబర్ట్ బౌహియార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పెర్నాడ్ రికార్డ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్గా పాల్ రాబర్ట్ బౌహియర్ ను నియమించింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుంది. వారి కొత్త ఉద్యోగంలో, పాల్ రాబర్ట్ పెర్నోడ్ రికార్డ్ ఆసియా చైర్మన్, సీఈవో ఫిలిప్ గ్వెట్టాట్ కు రిపోర్ట్ చేస్తారు. పెర్నోడ్ రికార్డ్ ఆసియా ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. పెర్నోడ్ రికార్డ్ ఇండియా వ్యాపార వ్యూహాన్ని పరివర్తన చెందించడం, వేగవంతం చేయడం, సంస్థ, పాల్రాబర్ట్ బాధ్యత వహిస్తారు.

జీఓ-52 ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 52ను తక్షణం ఉపసంహరించుకోవాలని గిరిజనేతరులను ఎస్టీ జాబితాల్లో చేర్చితే సహించేది లేదని గిరిజన ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు హెచ్చరించారు. బోయ,బెంతో ఒరియా కులాలలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని డిమాండ్ చేస్తూ బుధవారం విజయవాడ ధర్నాచౌక్ వద్ద గిరిజన ఐక్య కార్యచరణ కమిటీ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా జరిగిన సభలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్,యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల రామచంద్రయ్య మాట్లాడుతూ బోయ, బెంతో ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 52 జివో విడుదుల చేసి, రిటైడ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ కుమార్ తో ఎక సభ్య కమీషన్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ ధర్నాలో వాలువాయి ఉషా కిరణ్, తోకల చిన విరోజి, జగన్నాధం, చంటి, కుంభా గోపి, మద్దెల రామకృష్ణ, పివి.రమణ, బిఎల్.శేఖర్, గజ్జల లక్ష్మణ్, సూర్యానాయక్,తదితరులు పాల్గొన్నారు.

లీఫ్‌తో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, లారెన్స్‌సెండేల్ అగ్రో ప్రాసెసింగ్ ఇండియా, ఒక ఏకీకృతం చేయబడ్డ పూర్తి స్టాక్ అగ్ టెక్ పరిష్కారాల ప్రదాతతో, వ్యవసాయ సమాజంతో మరింత లోతుగా నిమగ్నమవ్వానికి, మద్దతునివ్వడానికి, మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌ని సంతకం చేసినట్లుగా ప్రకటించింది. బ్యాంక్ దాని విశిష్టమైన సేవలను, సదుపాయాలనూ రైతులు, వ్యయసాయ ఉత్పత్తిదారులు, ఇతర గ్రామీణ సమాజాల వ్యవసాయ ప్రెనౌర్సాండ్‌కి పొడిగిస్తుంది. ఈ సంబంధం ద్వారా ఈ మూడు రాష్ట్రాలలోంచి నాలుగు లక్షలకు పైగా రైతులు ప్రయోజనం పొందుతారని ఆశించబడింది.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన ఉండాలి : సత్యవతి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : తడి, పొడి చెత్త విభజన, సేకరణపై అవగాహన కలిగి ఉండాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఇవీ.సత్యవతి సంబదిత అధికారులను ఆదేశించారు. క్లీన్ ఆంధ్ర ప్రదేశ్(క్లాప్) కార్యక్రమంలో భాగంగా తడి-పొడి చెత్త, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించేందుకు నగర పాలక సంస్థ అందించిన మూడు రంగుల చెత్త బుట్టలను వినియోగించాలని తెలిపారు. ఈ మేరకు సర్కిల్-1లోని 48వ డివిజన్‌లో బుధవారం అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించి ఇంటింట కరపత్రాలను పంపిణి, సీఎన్‌జీ ఆటోలకు స్టిక్కర్లను అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదనపు కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు ప్రకారం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా ఈనెల 12 డిసెంబర్ 22 నుండి 18 డిసెంబర్ 22 వరకు వారం రోజుల పాటు 286 సచివాలయ పరిధిలోని 64 శానిటరీ డివిజన్లలోని 3 లక్షల కుటుంబాలకు మూడు రకాల చెత్త బుట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి నుండి వచ్చే చెత్తను వారి ఇంటి వద్దనే తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా విభజించి తడి చెత్తను ఆకుపచ్చ బుట్ట, పొడి చెత్తను నీలిరంగు బుట్టలో, ఎరుపు రంగు బుట్టలో ప్రమాదకర వ్యర్థాలను వేసి నగర పాలక సిబ్బందికి అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి, జోనల్ కమిషనర్-1 కేటీ.సుధాకర్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, పాల్గొన్నారు.